# ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం - 2014

**1.** ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం – 2014 కు లోక్‌సభ ఎప్పుడు ఆమోదం తెలిపింది?

1) 2014 ఫిబ్రవరి 18
2) 2014 ఫిబ్రవరి 20
3) 2014 మార్చి 1
4) 2014 ఫిబ్రవరి 19

**2.** ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం – 2014 కు రాజ్యసభ ఎప్పుడు ఆమోదం తెలిపింది?

1) 2014 ఫిబ్రవరి 18
2) 2014 ఫిబ్రవరి 20
3) 2014 ఫిబ్రవరి 19
4) 2014 ఫిబ్రవరి 28

**3.** ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం – 2014 రాష్ట్రపతి ఆమోదం పొందిన తేది ఏది?

1) 2014 ఫిబ్రవరి 18
2) 2014 ఫిబ్రవరి 20
3) 2014 మార్చి 1
4) 2014 జూన్ 2

**4.** పునర్ వ్యవస్థీకరణ చట్టం – 2014లో పేర్కొన్న అవతరణ దినం ఏది? (అప్పాయింటెడ్ డే)

1) 2014 జూన్ 1
2) 2014 జూన్ 3
3) 2014 జూన్ 4
4) 2014 జూన్ 2

**5.** పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న భాగాలు; షెడ్యూళ్లు; పరిచ్ఛేదాల (Section) సంఖ్య (వరుసగా)

1) 12; 13; 108
2) 13; 12; 108
3) 10; 11; 110
4) 12; 10; 105

**6.** పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జనాభా నిష్పత్తి? (2011 జనాభా లెక్కల ప్రకారం)

1) 57.32 : 42.68
2) 58.32 : 41.68
3) 56.32 : 43.68
4) 55.32 : 44.68

**7.** పరిచ్ఛేదం (Section) 7 ప్రకారం అవతరణ దినం, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న గవర్నర్ కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు గవర్నర్‌గా ఎంతకాలం పాటు కొనసాగుతారు?

1) అయిదు సంవత్సరాలు
2) ఆరు సంవత్సరాలు
3) పది సంవత్సరాలు
4) రాష్ట్రపతి నిర్ధారించిన కాలం వరకు

**8.** పరిచ్ఛేదం 8 (1) ప్రకారం ఉమ్మడి రాజధాని వాసుల రక్షణ బాధ్యత ఎవరిది?

1) కేంద్రం
2) గవర్నర్
3) కేంద్ర హోంశాఖ
4) రాష్ట్రపతి

**9.** పరిచ్ఛేదం 8 (4) ప్రకారం గవర్నరుకు సలహాదారులుగా కేంద్రం ఎంతమందిని నియమిస్తుంది?

1) 1
2) 2
3) 3
4) 4

**10.** పరిచ్ఛేదం 12 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన రాజ్యసభ స్థానాల సంఖ్య ఎంత?

1) 18
2) 11
3) 7
4) 10

**11.** పరిచ్ఛేదం 14 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన లోక్‌సభ స్థానాల సంఖ్య ఎంత?

1) 25
2) 13
3) 18
4) 12

**12.** పరిచ్ఛేదం 17 (1) ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన శాసనసభ స్థానాల సంఖ్య ఎంత?

1) 119
2) 150
3) 200
4) 175

**13.** పరిచ్ఛేదం 18 ప్రకారం గవర్నర్ ఎంతమంది ఆంగ్లో ఇండియన్ సభ్యులను శాసనసభకు నామినేట్ చేస్తారు?

1) 1 2) 2

3) 3 4) నామినేట్ చేయరు

**14.** పరిచ్ఛేదం 22 (1) ప్రకారం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుల సంఖ్య ఎంత?

1) గరిష్ఠంగా 40 2) గరిష్ఠంగా 70 3) గరిష్ఠంగా 60 4) గరిష్ఠంగా 50

**15.** రాజ్యాంగ అధికరణ 170, పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని పరిచ్ఛేదం 15 కింద ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలను 175 నుంచి ఎంతకు పెంచవచ్చు? (పరిచ్ఛేదన 26 (1) ప్రకారం)

1) 200 2) 250 3) 225 4) 275

**16.** పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన ఆర్డర్‌ను మార్చే అధికారం ఎవరికి ఉంటుంది?

1) గవర్నర్ 2) రాష్ట్రపతి 3) కేంద్రం 4) ఎన్నికల సంఘం

**17.** పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని ఏ పరిచ్ఛేదం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగ అధికరణ 214 ప్రకారం కొత్త హైకోర్టు నెలకొల్పే వరకు ప్రస్తుత హైకోర్టు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి హైకోర్టుగా ఉంటుంది?

1) పరిచ్ఛేదం 30 2) పరిచ్ఛేదం 31 3) పరిచ్ఛేదం 32 4) పరిచ్ఛేదం 33

**18.** పరిచ్ఛేదం 31 (1) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హైకోర్టును ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ఏమని పిలుస్తారు?

1) హైకోర్ట్ ఆఫ్ అమరావతి

2) హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

3) హైకోర్ట్ ఆఫ్ నవ్యాంధ్రప్రదేశ్

4) హైకోర్ట్ ఆఫ్ స్వర్ణాంధ్రప్రదేశ్

**19.** పరిచ్ఛేదం 31 (1) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్ట్ ఏర్పడేంతవరకూ ప్రస్తుతం ఉన్న ఉమ్మడి హైకోర్టును ఏమని పిలుస్తారు?

1) హైకోర్ట్ ఆఫ్ హైదరాబాద్ 2) హైకోర్ట్ ఆఫ్ తెలంగాణ

3) హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ 4) ఏదీకాదు

**20.** పరిచ్ఛేదం 31 (2) ప్రకారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఎక్కడ నెలకొల్పాలనే విషయంలో ఎవరు ఆదేశాలు జారీచేస్తారు?

1) ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ 2) రాష్ట్రపతి

3) కేంద్ర హోం మంత్రి 4) కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ

**21.** పరిచ్ఛేదం 32 (1) ప్రకారం హైదరాబాద్ హైకోర్టులోని ఎంతమంది న్యాయమూర్తులను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నియమించాలనే విషయాన్ని ఎవరు నిర్ణయిస్తారు?

1) ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ 2) రాష్ట్రపతి

3) కేంద్ర హోం మంత్రిత్వశాఖ 4) కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ

**22.** పరిచ్ఛేదం 47 (4) ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఆస్తులు, అప్పుల విషయంలో వివాదాలు తలెత్తితే పరస్పర అంగీకారంతో వాటిని పరిష్కరించుకోవాలి. పరస్పర అంగీకారం సాధ్యం కాకపోతే-

1) ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ ఒక ఉత్తర్వు ద్వారా సమస్యను పరిష్కరిస్తారు.

2) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను సంప్రదించి కేంద్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు ద్వారా సమస్యను పరిష్కరిస్తుంది.

3) కేంద్రం ఒక సలహా సంఘాన్ని ఏర్పరిచి, వారి సలహా మేరకు సమస్యను పరిష్కరిస్తుంది.

4) రాష్ట్రపతి ఒక ఉత్తర్వు ద్వారా పరిష్కరిస్తారు.

**23.** పరిచ్ఛేదం 58 ప్రకారం అవతరణ దినం నాటికి సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగికి చెందిన భవిష్య నిధిని ఎవరు భరిస్తారు?

1) అతడిని మొదటిసారిగా నియమించిన రాష్ట్రమే భరిస్తుంది.

2) రెండు రాష్ట్రాలు జనాభా నిష్పత్తి ప్రకారం భరిస్తాయి.

3) ఈ విషయంలో కేంద్రానిదే తుది నిర్ణయం.

4) ఏ రాష్ట్రానికి ఉద్యోగిని శాశ్వతంగా కేటాయించారో ఆ రాష్ట్రమే భరిస్తుంది.

**24.** పరిచ్ఛేదం 48, 49 ల ప్రకారం జనాభా నిష్పత్తి ఆధారంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు పంచుకునేవి ఏవి?

1) విభజన సమయానికి (ఉమ్మడి) ఆంధ్రప్రదేశ్ హద్దులకు అవతల ఉన్న ఆస్తులు

2) (ఉమ్మడి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సచివాలయ విభాగాధిపతి కార్యాలయ విలువలు

3) (ఉమ్మడి) ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కోశాగారం, బ్యాంకు నిల్వలు

4) పైవన్నీ

**25.** రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు రెండో షెడ్యూల్‌లో కేటాయించిన పార్లమెంటు స్థానాల్లో (25) ఎస్సీ, ఎస్టీలకు ఎన్ని స్థానాలను కేటాయించారు? (వరుసగా)

1) 4, 1 2) 4, 2 3) 3, 1 4) 3, 2

**26.** రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రెండో షెడ్యూల్లో కేటాయించిన అసెంబ్లీ స్థానాల్లో (175) ఎస్సీ, ఎస్టీలకు ఎన్ని స్థానాలను కేటాయించారు? (వరుసగా)

1) 19, 12 2) 29, 7 3) 29, 19 4) 19, 11

**27.** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం 2014 జూన్‌లో జారీచేసిన కేంద్ర ఆర్డినెన్స్ ప్రకారం తెలంగాణకు చెందిన ఎన్ని మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు?

1) 5 2) 6 3) 7 4) 8

**28.** 84 (1) పరిచ్ఛేదం ప్రకారం అవతరణ తేదీ నుంచి గోదావరి, కృష్ణా నదీ జలాల యాజమాన్య బోర్డు వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఒక శిఖరాగ్ర మండలిని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. పరిచ్ఛేదం 84(2) ప్రకారం ఈ మండలిలో సభ్యులెవరు?

1) కేంద్ర జలవనరుల మంత్రి 2) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

3) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 4) పై అందరూ

**29.** పరిచ్ఛేదం 95 ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యలో సమాన అవకాశాలను కల్పించడానికి ఉమ్మడి ప్రవేశ విధానాన్ని ఎన్ని సంవత్సరాలపాటు కొనసాగిస్తారు?

1) 5 2) 6 3) 7 4) 10

**30.** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏ కులాన్ని రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఆర్డర్ 1950 నుంచి తొలగించారు? (పరిచ్ఛేదం 28, 5వ షెడ్యూల్)

1) బేడ (బుడగజంగం) 2) బిండ్ల 3) బ్యాగర 4) ఏదీకాదు

**31.** పరిచ్ఛేదం 50 ప్రకారం పన్ను బకాయిలను (Arrears of taxes) వసూలు చేసే హక్కు ఎవరికి ఉంది?

1) ఆంధ్రప్రదేశ్‌కి

2) తెలంగాణకి

3) ఆస్తి (Property) ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికి

4) ఉమ్మడి రాష్ట్ర గవర్నర్‌కి

**32.** పునర్ వ్యవస్థీకరణ తర్వాత అధికవృద్ధి రేటును సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ఏ విధానాన్ని అనుసరిస్తోంది?

1) మిషన్ మోడ్ విధానం

2) యథాతథ వ్యాపార విధానం

3) లాంగ్‌మార్చ్ విధానం

4) నెమ్మదైన, నిలకడైన విధానం

**33.** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల శాసనసభల కాలాన్ని ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ ఏర్పడిన కాలం నుంచి లెక్కిస్తారని ఏ పరిచ్ఛేదం తెలుపుతుంది?

1) 20 2) 19 3) 18 4) 17

**34.** పునర్ వ్యవస్థీకరణ చట్టం 9వ షెడ్యూల్‌లో పేర్కొన్న కంపెనీలు, కార్పొరేషన్ల సంఖ్య ఎంత?

1) 90 2) 89 3) 107 4) 100

**35.** పునర్ వ్యవస్థీకరణ చట్టం 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న రాష్ట్ర స్థాయి సంస్థల సంఖ్య?

1) 107 2) 90 3) 117 4) 97

**36.** పునర్ వ్యవస్థీకరణ చట్టం ఏడో షెడ్యూల్‌లో పేర్కొన్న నిధుల సంఖ్య (List of funds)?

1) 69 2) 79 3) 89 4) 59

**37.** పరిచ్ఛేదం 30 (2) ప్రకారం ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తుల జీతాలు, అలవెన్సులను ఎవరు భరిస్తారు?

1) కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది

2) తెలంగాణ భరిస్తుంది

3) ఆంధ్రప్రదేశ్ భరిస్తుంది

4) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జనాభా నిష్పత్తి ప్రకారం భరిస్తాయి

**38.** నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్యాకేజీని రూపొందించే సమయంలో రాయలసీమ, ఉత్తర కోస్తా ప్రాంత విషయాల అవసరాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని ఏ పరిచ్ఛేదం చెబుతుంది?

1) 41 2) 42 3) 44 4) 46

**39.** పరిచ్ఛేదం 53 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ సంస్థల (State undertaking) ప్రధాన కార్యస్థానం లేదా కార్యాలయం (Head Quarters) ఆస్తులను, అప్పులను పంచడానికి ఏది ప్రాతిపదిక?

1) భౌగోళికం 2) జనాభా

3) భౌగోళికం, జనాభా 4) ఆర్థిక సంఘం నివేదిక

**40.** పరిచ్ఛేదం 56 (2) ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికంగా వసూలు చేసిన పన్నులు, శిస్తులను తిరిగి చెల్లించే బాధ్యత ఎవరిది?

1) కేంద్ర ప్రభుత్వం 2) ఆంధ్రప్రదేశ్

3) తెలంగాణ 4) రెండు రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికపై చెల్లించాలి

**41.** పరిచ్ఛేదం 59 ప్రకారం పింఛన్ చెల్లింపులను ఎన్నో షెడ్యూల్ నియమాల ప్రకారం పంచాలి?

1) 7 2) 8 3) 6 4) 5

**42.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంఘానికి సంబంధించిన నియమాలు ఉన్న పరిచ్ఛేదం?

1) 64 2) 69 3) 70 4) 71

**43.** పరిచ్ఛేదం 75 ప్రకారం పదో షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విషయంలో సందర్భాన్ని బట్టి ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఇతర రాష్ట్ర ప్రజలకు సేవలందించడం కొనసాగాలి. ఎంతకాలం సేవలు అందించాలనే విషయంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాదిలోపు ఒక ఒప్పందానికి రాకపోతే ఆయా సేవలను కొనసాగించే కాలపరిమితిని ఎవరు నిర్ణయిస్తారు?

1) కేంద్ర ప్రభుత్వం

2) ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్

3) రాష్ట్రపతి

4) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

**44.** పరిచ్ఛేదం 77 ప్రకారం స్థానిక, జిల్లా, జోనల్, మల్టీజోనల్ ఉద్యోగులను ఎలా కేటాయిస్తారు?

1) రెండు రాష్ట్రాలకు జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయిస్తారు.

2) ఏ ఉద్యోగికి నచ్చిన రాష్ట్రానికి అతడిని కేటాయిస్తారు

3) ఉద్యోగి విభజన సమయానికి ఏ రాష్ట్రంలో పనిచేస్తే ఆ రాష్ట్రానికే కేటాయిస్తారు.

4) ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్‌దే తుది నిర్ణయం

**45.** పరిచ్ఛేదం 80 ప్రకారం ఉద్యోగుల కేటాయింపు కోసం ఏర్పడిన సలహా సంఘాలు ఏవి?

1) కమల్‌నాథన్, ప్రత్యూష్ సిన్హా

2) శ్రీకృష్ణ, షీలా బిడే

3) జైరామ్ రమేష్, జోసెఫ్ థామస్

4) ఎన్.కె. సింగ్, రాజీవ్ శర్మ

## జవాబులు

1-1; 2-2; 3-3; 4-4; 5-1; 6-2; 7-4; 8-2; 9-2; 10-2; 11-1; 12-4; 13-1; 14-4; 15-3; 16-4; 17-1; 18-2; 19-1; 20-2; 21-2; 22-2; 23-4; 24-4; 25-1; 26-2; 27-3; 28-4; 29-4; 30-1; 31-3; 32-1; 33-1; 34-2; 35-1; 36-1; 37-4; 38-4; 39-2; 40-4; 41-2; 42-3; 43-1; 44-3; 45-1.

**రచయిత: షేక్ పీర్ సాహెబ్**